# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 03-12-2021**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-12-03 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2021-12-04 | 2021-12-05 | 2021-12-06 | 2021-12-07 | 2021-12-08 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 3.0 | 12.0 | 10.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 28.2 | 28.3 | 28.0 | 28.4 | 28.2 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 21.4 | 21.7 | 22.0 | 21.8 | 21.7 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 83 | 84 | 88 | 85 | 80 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 58 | 50 | 54 | 55 | 49 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 8.0 | 7.0 | 7.0 | 6.0 | 8.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 250 | 270 | 0 | 340 | 350 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 6 | 6 | 4 | 5 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలోఆకాశం పాక్షికంగామేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 28-29 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 21-22 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

పొడి వాతావరణ పరిస్థితులలో విత్తుటకు తగినంత తేమ ఉన్నప్పుడు డిసెంబర్ మొదటి పక్షంలో వేరుశనగ విత్తుకొనవచ్చును.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • పొడి వాతావరణం వున్న చోట్ల పిలక దశలో వున్న వరి పంటలో ఎకరాకు 20 కిలోల యూరియ మరియు 10 కిలోల పోటాష్ ను వెదజల్లుకోవాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో ఉల్లికోడు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్బండిజెం 3 జి. గుళికలు ఎకరాకు 10 కిలోల చొ.న. వెదజల్లుకోవాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • డిసెంబర్ మొదటి పక్షంలో వేరుశనగ విత్తే రైతులు తప్పనిసరిగా ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 2 మి.లీ. + 4 మి.లీ. కిలో విత్తనానికి చొ.న. ఆ తరువాత టేబుకోనజోల్ 1 గ్రా. కిలో విత్తనానికి చొ.న. కలిపి విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. |
| కంది | • ప్రస్తుతం కంది మరియు ఇతర అపరాలలో మొగ్గ దశ మొదలయ్యే అవకాశం ఉన్నందున మారుకా మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు మరియు ఇతర కాయ తొలుచు పురుగులు ఆశించకుండా గ్రుడ్డు దశలోనే వేప నూనె 5 మి.లీ. + 1 గ్రా. సబ్బు పొడి (లేక) 5 శాతం వేప గింజల కషాయం (5% NSKE) (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. + డి.డి.వి.పి. 1 మి.లీ./లీ. నీలికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| ఫీల్డ్ బీన్ | • ప్రస్తుత వాతావరణం చిక్కుడు జాతి పంటలలో పేను బంక ఆశించడానికి అనుకూలం. నివారణగా డైమీథోయేట్ 2 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| టమోటా | • ప్రస్తుత వాతావరణం టమాటో పంటలో ముందుగా ఆశించు ఆకు మాడు తెగులుకు అనుకూలం. నివారణగా మాంకోజెబ్ (లేదా) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేదా) ప్రోపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి చొ.న 15 రోజుల వ్యవధిలో రెండు లేక మూడు సార్లు పిచికారి చేసుకోవాలి. |
| బొప్పాయి | • గత వారం కురిసిన వర్షాలకు బొప్పాయిలో వేరుకుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది . నివారణగా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళను తడపాలి. • శిలీంధ్ర తెగుల్ల ఉధృతి పెరగకుండా లీటరు నీటికి 1 గ్రా. కార్బండిజెం చొ.న కలిపి మొక్కలపై పిచికారి చేయాలి. |
| మిరప | • ప్రస్తుతం కురిసిన వర్షాలకు మిరప నారు మడులల్లో నారు కుళ్ళు తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ లీటరు నీటితో కలిపి లేదా 1 శాతం బోర్డో మిశ్రమంతో కలిపి పిచికారి చేయాలి. |